విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 04, నవంబర్ 2023

విద్యాసంస్థల బంద్ గోడపత్రిక ఆవిష్కరణ

బందు విజయవంతం చేయాలని విద్యార్థి..యువజన సంఘాలు పిలుపు

విశాలాంధ్ర– నందికొట్కూరు : విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు ఈనెల 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి రాంబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కుమార్, మరిస్వామిలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బందుకు సంబంధించిన గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశబ్దంకు పైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్న, ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం అయ్యయన్నారు. బ్రాహ్మణి ఉక్కు పరిశ్రమ పేరుతో భారీ పరిశ్రమకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వం, తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని శంకుస్థాపనలు, నిర్మాణం పూర్తి చేస్తామని హామీలు మాత్రం ఇస్తూ, చేస్తూ వస్తున్నాయని, చివరికి, తక్కువ సామర్థ్యం తో పరిశ్రమను పూర్తి చేసేందుకు ఇప్పటి ప్రభుత్వం శంకుస్థాపన చేసిందన్నారు. డిగ్రీలు, ఇంజనీరింగ్, ఎంబిఏ, ఎంసిఏ చదువుకున్న యువత బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ కు వలస వెళుతున్నారన్నారు, ఇక్కడ నిర్మాణ దశలో ఆగిపోయిన గతంలోని భారీ పరిశ్రమనే పరిశ్రమ పూర్తతే ఇక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే నీళ్లులేక వర్షాలు లేక కరువుతో వున్నా ఈ ప్రాంతం కడప ఉక్కు పరిశ్రమ వస్తే భారీగా అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులకు ఇక్కడే వేలాది మందికి ఉపాది దొరుకుతుందని. అందుకోసం విద్యార్థులు, యువకులు కలిసి నవంబర్ 8 నా జరిగే బంద్ ను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చరు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ జిల్లా నాయకులు రంగస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మహానంది, పి వై ఎల్ జిల్లా నాయకులు నవీన్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

డోన్ : విశాఖ ఉక్కు పరిరక్షణకై, కడప స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని ఈనెల 8న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో విద్యార్థి, యువజన, ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో గోడపత్రిక విడుదల చేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ డోన్ ఇన్చార్జి మద్దిలేటి స్వామి, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు రమణ,యూటీఫ్ రాష్ట్ర నాయకులు సుబ్బారెడ్డి ,పిడియస్ యూ జిల్లా అధ్యక్షులు పవన్ వారు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ కాపాడాలని కార్మికుల ఉద్యమం 1000 రోజులకు చేరుతున్న సందర్భంగా బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కడప స్టీల్ ఫ్యాక్టరీ పునాదులకే పరిమితమైంది దానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, విభజన హామీలు అమలు, విద్య పట్ల, నిరుద్యోగుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ చేసి నిరసన తెలపాలన్నారు. ఈఉద్యమంలో విద్యార్థులు, నిరుద్యోగులను కూడా పాల్గొనే విధంగా 8న రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను బందు నిర్వహిస్తున్నామని తెలిపారు. బంద్‌లో అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి యువజన సంఘాలు పాల్గొంటున్నారు. బంద్ విజయవంతంలో ప్రజలు, నిరుద్యోగ యువత, విద్యార్థులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలి

విశాలాంధ్ర–డోన్ : అంగన్‌వాడి కార్యకర్తలకు తలనొప్పిగా మారిన ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య అన్నారు. శుక్రవారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సమస్యలపై నిరసన తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు సంఘాల తీర్మానం చేసిన డిమాండ్స్‌తో పాటుగా ఎఫ్ఆర్ఎస్ యాప్ ఎవ్వరు చేయకూడదన్నారు. అధికారుల ఒత్తిడికి ఎవ్వరూ భయపడకుండా యూనియన్ నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్నారు. ఎవరైనా మాటవీనకుండా ఎఫ్ఆర్ఎస్ యాప్ చేస్తే వారు యూనియన్ మాటను దిక్కరించినవారు అవుతారని తెలిపారు. ఒకవేళ అధికారులు భయపెడితే మా దృష్టికి తసుకునిరావాలని, అంగన్‌వాడిలకి ఏఐటీయూసీ నాయకుల సహకారం, ధైర్యం, భరోసా ఉంటుందని సూచించారు. అంగన్‌వాడి టీచర్స్ అందరు సహకరించి ఒకే మాటమీద ఉండాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు అబ్బాస్ , పుల్లయ్య,, అంగన్వాడీ అసోసియేషన్ అధ్యక్ష్య,కార్యదర్శులు చాందిని, ఎస్తేరు, అంగన్‌వాడి టీచర్స్ జయలక్ష్మి, షరీఫా, సుగుణ, మస్తాన్బి, లక్ష్మశ్వరి, నిర్మల, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

చల్లా సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర–అవుకు: దివంగత శాసనమండలి సభ్యులు చల్లా భగీరథ్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని మెమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. చల్లా ఫామ్‌హౌస్‌లో చల్లా భగీరథ్‌రెడ్డి ప్రథమవర్థంతిని సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాటసాని రామిరెడ్డి, చల్లా రాజశేఖర్ రెడ్డి, జిల్లా శ్రీలక్ష్మి,చల్లా రఘునాథరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, జయచంద్రారెడ్డిలు చల్లాసమాధి వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చల్లా కుటుంబానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. స్వర్గీయ చల్లా రామకృష్ణారెడ్డి, స్వర్గీయ చల్లా భగీరథ్ రెడ్డి లు ప్రజలకు ఎన్నో సేవలు చేశారని అన్నారు. వారి స్థానం ప్రజల్లో శాశ్వతంగా ఉంటుందని అన్నారు. వారి అకాల మరణం పార్టీకి ప్రభుత్వానికి తీరంలోటని అన్నారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.సర్పంచ్ మంద గురమ్మ,చల్లా రామేశ్వర్‌రెడ్డి, సుజాతమ్మ, విక్రాంత్‌రెడ్డి, చైతన్య రెడ్డి, చరణ్‌రెడ్డి, హిమకర్ రెడ్డి చల్లా అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఎంఈజీపీ పథకంతోనే మహిళల ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర – పాములపాడు : మహిళల ఆర్థిక అభివృద్ధి చెందే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం(పీఎంఈజీపీ) యొక్క ఉద్దేశమని వెలుగు పీడీ కృష్ణారెడ్డి, మండల పరిధిలోని జూటూరులో ప్రధానమంత్రి ఉపాది కల్పన పథకం కింద లబ్ధి పొందిన చిలక వెంకట రమణమ్మ జిరాక్స్ షాపును ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలిగిపిడి శ్రీధర్‌రెడ్డి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ తిమ్మప్ప, ఏపిఎం అనురాధ పాల్గొన్నారు. షాపును ప్రారంభించారు. అనంతరం పీడీ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పేద మహిళల ఆర్థికాభివృద్ధి పెంచేందుకు ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. అందుకు ఉదాహరణ చిలుక వెంకట రవణమ్మ అనే ఈమె ఈపథకం కింద కృష్ణరావు పేట యూనియన్ బ్యాంక్ నుండి 1.06లక్షలు రుణాన్ని 35శాతం రాయితీతో పొంది, ఆ డబ్బు ద్వారా జిరాక్స్, లామినేషన్, ఆధార్ కార్డు పీవీసీ కార్డు మిషన్ తదితరులు వాటిని తయారు చేయవచ్చని తెలిపారు ఈ పథకాన్ని మహిళలందరూ సభ్యులు చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ సావిత్రమ్మ, హెచ్చీ పుల్లయ్య, పంచాయతీ సెక్రెటరీ, వెలుగు సీసీలు పాల్గొన్నారు.

పశుకిసాన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర – పాములపాడు : బ్యాంకు,పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఆసక్తిగల పాడి రైతులు తమ అర్హతలు,బ్యాంకులు నిర్ణయించిన రేట్లు ప్రకారం పసు కిసాన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలనిపాములపాడు పశు వైద్యాధికారి అనిల్ తెలిపారు. శుక్ర వారం ఆయన పశు కిసాన్ రుణాలు మంజూరు చేసేందుకు పాములపాడు, కృష్ణరావుపేట యూనియన్ బ్యాంక్ మేనేజర్లను కలిసి చర్చించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన

రైతులకు బ్యాంకుల ద్వారా పూచికత్తు లేకుండా రూ.50 వేల నుండి లక్ష వరకు బ్యాంకు వారి నిర్ణయించినట్లు రుణం మంజూరు చేయబడుతుందన్నారు. దరఖాస్తు ఫారమ్‌లు మీసేవ లో అందు బాటులో ఉంటాయని అందుకు సంబంధించి బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, మరియు ఆధార్‌కార్డ్ జిరాక్స్ జత చేసి ఒక కాపీని వెటర్నరీ డాక్టర్‌కి మరియు మరొక కాపీని బ్యాంకులో అందజేయాలని మండలంలోని ఆసక్తిగల రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన

జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

విశాలాంధ్ర –నంద్యాల: అసంపూర్తిగా ఉన్న నంద్యాల తహసీల్దార్ కార్యాలయాన్ని మరమ్మతులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ పంచాయతీరాజ్ ఎస్ఈ రామ్మోహన్‌ను ఆదేశించారు. నంద్యాల తహసీల్దార్ కార్యాలయం వెనుక భాగంలో నూతనంగా నిర్మించి అసంపూర్తిగా ఉన్న కార్యాలయ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తోన్న తహసీల్దార్ కార్యాలయంలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సైడ్ వాల్స్, ఫ్లోరింగ్, ఎలక్ట్రిసిటీ ఇతర చిన్న చిన్న పనులను నాణ్యతలో రాజీ పడకుండా వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా మినరల్ ఫండ్ కింద మంజూరైన రూ.25 లక్షలతో అసంపూర్తి పనులను వెంటనే పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. నిబంధనల ప్రకారం వెంటనే టెండర్లు ఖరారు చేసి పనులు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల తహసీల్దార్ శ్రీనివాసులు పంచాయతీరాజ్ డిఈ, ఏఈలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

మద్దతు ధర లేకపోతే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

విశాలాంధ్ర బనగానపల్లె: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేనప్పుడు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతు సంక్షేమానికి అండగా నిలుస్తుందని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నందవరం గ్రామం ఆర్‌బికేలో వ్యవసాయ శాఖ మరియు పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో జొన్నపంట కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కనీసం మద్దతు ధర లేనప్పుడు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా అధికారి డాక్టర్ టి.మోహన్ రావు, జిల్లా పౌర సంస్థల సంస్థ అధికారి రాజు, వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి ఓబులేసు, రెవెన్యూ అధికారులు, రైతు సోదరులు, గ్రామ సచివాలయ సిబ్బంది వివిప తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదుపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్: స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ప్రతినిధి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్బన్‌స్థాయి మున్సిపల్ కౌన్సిలర్లకు, ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లకు ఓటర్ నమోదు ప్రక్రియ, తొలగింపు ప్రక్రియ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకూరు టౌన్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కో–ఆప్షన్ మెంబర్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, జేసీఎస్ కన్వీనర్, వార్డు ఇన్చార్జిలు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

కోవెలకుంట్ల : మండలంలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కుకోసం దరకాస్తు చేసుకోవాలని తహశీల్దార్ పుష్పకుమారి తెలిపారు.శుక్రవారం తహశీల్దార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని యువతీ యువకులు నూతన ఓటు హక్కును వినియోగించు కోవాలని అలాగే ఎవరైనా ఓటు కార్డులో పేరులో మార్పు,ఇంటి చిరునామాలు తప్పొప్పులు ఉన్నా సరిచేసుకోవాలని మండల ప్రజలకు తెలిపారు.

బస్సుయాత్ర తోనే ఎన్నికల శంఖారావం ప్రారంభం

విశాలాంధ్ర ఆళ్లగడ్డ : బస్సుయాత్రతోనే ఎన్నికల శంఖారావం ప్రారంభమవుతుందని వైసీపీ నేతలు పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో ఈనెల 7న జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని జిల్లా వైసీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా కో–ఆర్డినేటర్ ఆకేపోగు అమర్నాథ్‌రెడ్డి, వైసీపీ ఎన్నికల పరిశీలకులు నరసింహారెడ్డి, రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డిలు పిలుపునిచ్చారు. స్థానిక గంగుల కార్యాలయ ఆవరణంలో తాలూకాలోని ముఖ్య వైసీపీ నాయకులు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలతో సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలన్న అంశంపై సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ ఈనెల 7న సామాజిక సాధికారిక బస్సుయాత్ర నంద్యాల జిల్లా మొట్టమొదటగా ఆళ్లగడ్డలోనే జరుగుతుందన్నారు. నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీలను ఓటు బ్యాంకు కోసమే వాడుకున్నాయని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారందరికి పెద్దపీట వేసిందన్నారు.మంగళవారం సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు ఈ బస్సు యాత్ర జరుగుతుందని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. నంద్యాల జిల్లా అధ్యక్షులు సీనియర్ వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ అందరూ ఒకసారి ఆలోచన చేయాలని కోరారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు లోకల్ బాడీలతో పాటు ప్రభుత్వ ప్రాధాన్యత పదవుల్లో పెద్దపీట ఇవ్వడం జరిగిందన్నారు. జలవనరుల ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసింది వైసీపీయేనన్నారు. రూ.2.40 వేల కోట్లను వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారునికే అందేలా చేసిన ఘనత ప్రభుత్వ సొంతమన్నారు. ఈనెల 7 బస్సుయాత్రతో ఎన్నికల శంఖారావం ప్రారంభమైనట్లే అని గంగుల అన్నారు. నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర– నందికొట్కూరు : స్థానిక 26వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తన వార్డుకు సంబంధించిన వైసీపీ కుటుంబాలు భారీగా వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి హాజరయ్యారు. ఆయన సమక్షంలో 50 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారందరికీ ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాండ్ర మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలన నచ్చక వారంతా తమ పార్టీలో చేరారన్నారు. నియోజకవర్గంలో తమ పార్టీకి రోజురోజుకు బలం పెరుగు తోందన్నారు. మున్ముందు టీడీపీలోకి భారీగా వలసలు ఉంటాయని అన్నారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నేతలు మల్లికార్జున్‌రెడ్డి, భరత్‌రెడ్డి, హుస్సేన్, చంద్ర, మజీద్, మాభాష, సోడా ముత్తు, రాఘవ, రవి, అనురాధ, శైలజ, సలీమా, మాట్లాడుతూ మాండ్ర నాయకత్వంలో పనిచేసేందుకు తామంతా ఉత్సాహంగా ఉన్నామన్నారు. పార్టీ బలో పేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాతా రమేష్‌రెడ్డి, జయసూర్య, ముత్తు జావలి, షకీల్ అహ్మద్, లాయర్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, బి.జనార్ధన్, ఎస్ఎండి జమీల్, రసూల్ ఖాన్,నిమ్మకాయల మోహన్, రాజు, బొల్లెద్దుల రాజన్న, కళాకారు, ప్రవీణ్ రగడ, మద్దిలేటి, ప్రభు కుమార్, సురేషు, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అర్థశాస్త్ర దినోత్సవం

విశాలాంధ – బనగానపల్లె : అమర్త్యసేన్ పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వం డిగ్రీ కళా శా లలో అర్థశాస్త్ర విభాగంలో అమర్త్యసేన్ పుట్టినరోజు వేడుకలను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బాబునాథ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని అర్థశాస్త్ర అధ్యాపకుడు రామన్న నిర్వహించారు. అర్థశాస్త్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.సమావేశాన్ని ఉద్దేశించి రామన్న మాట్లాడుతూ 1933 నవంబరు 3న బెంగాల్‌లోని శాంతినికేతన్‌లో జన్మించిన అమర్త్యసేన్ పీహెచ్డీ పూర్తి చేసిన తర్వాత వివిధ రకాల విశ్వవిద్యాలయాల్లో ఆయన ప్రొఫెసర్‌గా పని చేశాడు. అనేక రచనలను చేసి సంక్షేమం వైపు ఆలోచనలు అర్థశాస్త్రంలో విశేషకృషికి 1998లో నోబెల్ బహుమతి లభించింది. సంక్షేమ రంగం లో విశేష కృషి చేసినందుకు 1999లోభారతరత్న పురస్కారంతో ఆయనను భారత ప్రభుత్వం సత్కరించింది పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులైన బడే సాహెబ్, సూర్యనారాయణ , రామకృష్ణ, మహమ్మద్‌గౌస్ విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర–అవుకు: రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు

అందించిన ఘనత ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి దేనని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. స్థానిక సచివాలయం–2 పరిధిలో రెండో రోజు గడపగడప కు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించారు. కార్యకమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర ఏళ్లకాలంలో రాష్ట్రంలో కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చల్లా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు విగ్నేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మండలస్థాయి అధికారులు, సచివాలయ ఉద్యో గులు, వాలంటరీలు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశం

విశాలాంధ్ర –బనగానపల్లె: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జిలకు "బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ "కార్యక్రమం మరియు బాట్ రిజిస్ట్రేషన్ గురించి స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం (నేడే) ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గపార్టీ బూత్ లెవల్ ఇన్‌చార్జ్‌లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

నాయకులపై తప్పుడు కేసులు తగదు

విశాలాంధ్ర –చాగలమర్రి : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ

మంత్రి కొల్లురవీంద్రలపై తప్పుడు కేసు నమోదు చేయడం దారుణమని జిల్లా బీసీ సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజుయాదవ్ తెలిపారు. శుక్రవారం చాగలమర్రిలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లుగా కల్తీ, నాసిరకమైన మద్యం విక్రయిస్తూ లక్ష కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి చంద్రబాబు హయాంలో మద్యం కుంభకోణం జరిగిందంటూ కేసుపెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు, కొల్లురవీంద్రపై తప్పుడు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వరుసగా చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. చంద్రబాబు ఏదో చేశారంటూ కేసులు పెట్టడం జగన్‌రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనమన్నారు. సమావేశంలో పార్టీ బీసీ నాయకులు లక్ష్మీనారాయణగౌడ్, రామతీర్థం, దూదేకుల మహబూబ్‌బాషా, బాల దస్తగిరి, మంగలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ పంట రుణాలు మంజూరు చేయండి

విశాలాంధ్ర – పాములపాడు : వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు వేంపెంట సింగల్ విండో అ ధ్యక్షులు మచ్చ వెంకటస్వామి, జెసిఎస్ కన్వీనర్ టి.నాగరాజు, సొసైటీ సీఈవో సునీల్‌రెడ్డి కలిసి పంట రుణాలు, రాజన్న చేయూత రుణాలు మంజూరు చేయాలని శుక్రవారం కెడీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్

ఎస్వీ విజయ మనోహరిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వేంపెంట సింగిల్‌విండో సొసైటీ ద్వారా రైతు లకు పంటరుణాలు, రాజన్న చేయూత ద్వారా ప్రతి రైతుకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. వర్షాబావ పరిస్థితుల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పంటలు రాక రైతులు నష్ట పోయారని రబి సీజన్‌లో రైతులకు సొసైటీ ద్వారా రుణాలు మంజూరు చేయాలని వారు తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 04, నవంబర్ 2023

భవన నిర్మాణ కార్మికులకు ప్రసూతి సహాయం అందించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కోర్టు ఉన్నవారికి ,ప్రసూతి కాన్పులు అయినవారికి గత ప్రభుత్వం 20,000 రూపాయలు ఆర్థిక సాయం 2019 నుండి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు వారికి కార్మికులారా ఎలాంటి ఆర్థిక సహాయం ఇవ్వకుండా వారి పొట్ట కొడుతూ ఉన్నారని ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షు లు యు వీరేష్ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు అన్నా రు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు కు నిధులు విడుదల చేసి ,వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులకు గతంలో పనిముట్లు కిట్స్ అందించేవారని, ఇప్పుడు అందజేయడం లేదని వాం న్నారు,అనంతరం కార్మిక శాఖ అధికారికి ఎం శారద కు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో సుంకన్న,టి విజయ్,నరసింహులు, పాల్గొన్నారు.

కర్నూలు రూరల్ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లాలోని అనేక మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి కర్నూల్ రూరల్ గ్రామాలను తుగ్గలి మండలాన్ని ప్రకటించకపోవడం ఎంతో విచారణకరమని శుక్రవారం కర్నూల్ డిఆర్ఓ కార్యాలయం ఇంచార్జ్ డీఆర్ఓ మల్లికార్జున సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప, మోసే, బత కన్నా, జాన్, రామాంజనేయులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ మునెప్ప మాట్లాడుతూ వర్షా బావ పరిస్థితుల వలన కర్నూల్ రూరల్ దేవమాడ,దొడ్డి పాడు, పూల తోట,గొందిపర్లే,తాండ్రపాడు ,పంచలింగాల, గార్గేయపురం,ఎదురూరు, సింగవరం, నిర్జూరు, మునగలపాడు ,సుంకేసుల, రేమట నందన పల్లె నూతనపల్లె పసుపుల, రుద్రవరం, ఉల్చాల, దిన్నదేవరపాడు ,గ్రామాలలో వేరుశనగ, మిరప, వరి ,పొగాకు ,కంది, ఉల్లిగడ్డ, పత్తి ,పంటలు వేసుకుని ఎకరానికి 30 వేల నుండి 50 వేల రూపాయలు నష్టపోయారని తక్షణమే కర్నూల్ రూరల్ గ్రామాలను కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు సహాయ కార్యక్రమాలు చేపట్టాలని రైతులకు వాణిజ్య పంటలకు 50 వేల రూపాయలు ఇతర పంటలకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల ఈ న్యాయమైన రైతుల సమస్యల పరిష్కారం కొరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో ఆందోళనలకు, నిరసనలకు, పూనుకుంటామని వారు తెలిపారు.

పల్లె పొమ్మంటుంది పట్నం రమ్మంటుంది

కొత్తపేటలో వలస వెళుతున్న ప్రజలు

విశాలాంధ్ర - హొళగుంద : మండలంలోని కొత్తపేటలో శుక్రవారం కుటుంబాల ప్రజలు బ్రతుకుతెరువు కోసం సంగారెడ్డి జిల్లాకు వలస వెళ్లారు. ఉపాధి దొరకక బ్రతకడం కష్టంగా ఉన్నదని అందుకోసం తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లాకు పత్తి వేరే పనికి వెళుతున్నామని ప్రజలు తెలిపారు .అధిక సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లడంతో వీధులు ప్రజలు లేక బోసిపోతున్నాయి .వర్షం పాతం అతి తక్కువగా నమోదు కావడం ఆశాసనకంగా పంటలు పండక ఉపాధి దొరకక ప్రజలు దిక్కు ముఖం పట్టారు ఉపాధి నిధులు పనులు ప్రారంభం కావడం లేదని ఉపాధి పనుల్లో పాల్గొన్నప్పటికీ డబ్బులు సక్రమంగా అందలేదని ప్రజలు ఆరోపించారు. భారీ సంఖ్యలో ప్రజలు వలస పోవడంతో బంధుమిత్రులు కన్నీరు మున్నీరైనారు.

విద్యాసంస్థల బంద్ కు మద్దతు తెలియజేయండి

విశాలాంధ్ర - కర్నూలు : నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న విద్యాసంస్థల బందుకు మద్దతు తెలియజేయాలని కర్నూల్ క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సాయి గోపాల్ వామపక్ష విద్యార్థి యువజన సంఘం నాయకులు కోరారు.శుక్రవారం వైస్ ఛాన్సలర్‌ను కలిసిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న , ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, జిల్లా కోశాధికారి మునిస్వామిలు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గురు సీఎంలు శంకుస్థాపన చేసిన శిలాఫలకాలకే పరిమితమైన కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు, విద్యార్థుల యువకుల బలిదానాలతో సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి రా మెటీరియల్ కేటాయించాలని వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8 తేదీన ఎల్కేజీ నుండి పీజీ వరకు విద్యా సంస్థలు బందు పిలుపునివ్వడం జరిగిందని కావున ఈనెల 8 తేదీన యూనివర్సిటీలో పరిధిలో జరిగే పరీక్షలన్నీ పోస్ట్ వాయిదా వేసి బందుకు సహకరించాలని వారు కోరారు.

వలసల నివారణకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ప్రజలు వలసలు పోకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఎంపీడీవో అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్నాయని మండలంలో మొత్తంగా 3000 మంది కూలీలకు ప్రతిదినం పని కల్పించాలని నిర్ణయించడం జరిగిందని పని అడిగిన ప్రతి కూలీకి పని కల్పించడానికి గ్రామపంచాయతీ సిద్ధంగా ఉన్నాయని ఆ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ ని కానీ, పిఎస్ ను కానీ లేదా మండల స్థాయిలో ఎంపీడీవోని కానీ ఏపీవో ని కానీ కలవాలని ఆయన సూచించారు.

వెల్ఫేర్ స్టాంపును రద్దు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: 20 రూపాయల వెల్ఫేర్ స్టాంపును తక్షణమే రద్దు చేయాలని సీనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, మై రాముడు, సత్యనారాయణలు డిమాండ్ చేశారు. శుక్రవారం వెల్ఫేర్ స్టాంపు ను రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు నాలుగు స్తంభాల మండపం దగ్గర రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ అనాలోచిత నిర్ణయం వల్ల అక్టోబర్ 5 నుండి న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ఇప్పటికే 100 రూపాయలు వెల్ఫేర్ స్టాంపు ఉందని, అదనంగా 20 రూపాయల స్టాంపు తీసుకురావడం వలన కక్షిదారుల పై భారం పడుతుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని,న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బారసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగస్వామి అధ్యక్షతన జరిగిన రిలే నిరాహార దీక్షలలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణయ్య, న్యాయవాదులు కాశీ విశ్వనాథ్, అశోక్ కుమార్, సూరజ్, రఘు శేఖర్, హరికృష్ణ, నరసింహులు, మధు, రామన్న,రవితేజ కూర్చున్నారు.

మున్సిపల్ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూల్ : మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుద్ధ విభాగంలో పనిచేస్తున్న పర్మినెంట్, ఔట్సోర్సింగ్, కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ .మునెప్ప, నగర డిప్యూటీ కార్యదర్శి టి.రామాంజనేయులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ భార్గవ్ తేజ వినతి పత్రం సమర్పించారు.కార్మికులకు రావాల్సిన వారాంతపు సెలవు ఆదివారం పూర్తి సెలవు దినంగా ప్రకటించాలని, 3 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న యూనిఫామ్,సిట్టింగ్,చార్జీలు చెల్లించాలని, అలాగే కార్మికులకు రావాల్సిన కొబ్బరినూనె,సబ్బులు,కేర్ టేకర్, 108, ఔట్సోర్సింగ్ కార్మికులకు మెడికల్ అలవెన్సులు చెల్లించాలని, కరోనా లో చనిపోయిన కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

టీడీపీని గెలిస్తేనే ప్రజలకు భవిష్యత్తు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే ప్రజలకు భవిష్యత్తు ఉంటుందని టిడిపి కర్నూలు నగర కమిటీ అధ్యక్షుడు నాగరాజు యాదవ్ అన్నారు. శుక్రవారం నగరంలోని 1 వ వార్డు పెద్ద మార్కెట్లో తెలుగుదేశం పిలుస్తోంది నగరమా మేలుకో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు యాదవ్ మాట్లాడుతూ కర్నూల్లో టి.జి భరత్ గెలవాలని, రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యేందుకు తామంతా ప్రజల్లో తిరిగి చైతన్యం తెచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వార్డులోని దుకాణాలు, వీధుల్లోని ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలను కలిసి తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాల గురించి వివరించారు. నాలుగున్నర సంవత్సరాలుగా ఈ ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి టి.జి భరత్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. భరత్ గెలిస్తే స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటారని చెప్పారు. టిడిపి గెలిస్తేనే సంక్షేమం, అభివృద్ధి ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు మన్సూర్ ఆలీఖాన్, భాస్కర్, అబ్బాస్,రామాంజనేయులు, హమీద్, వినోద్ చౌదరి,రమేష్, రమీజ్, ఈశ్వర్,రాజశేఖర్ రెడ్డి, గణేశ్, ఏసు,మణి ప్రకాష్,మహిళా నాయకురాళ్లు రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి,నాగేశ్వరి, లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ వాల్ పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈనెల 8 న జరిగే విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి యువజన సంఘం నాయకులు శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో , ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ భాష,ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు భరత్ కుమార్, పిడిఎస్యు జిల్లా కోశాధికారి సోమశేఖర్, పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అఖండ, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పగడాల రమేష్ మాట్లాడుతూ కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా రాయలసీమ యువతకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా వెనకబడిన రాయలసీమ జిల్లాల అభివృద్ధికి తోడ్పడుతుందని కడప ఉక్కు పరిశ్రమ విభజన హామీల్లో భాగంగా ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వమే నిధులు వెచ్చించి కడపలో ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం కృషి చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం, ప్రతిపక్ష టీడీపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేయాలన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఎన్నికలు సీట్లు తప్ప యువత గురించి యువత ఉపాధి అవకాశాల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడవడమే కాకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ,కొత్త పార్లమెంట్ భవన నిర్మాణానికి స్టీల్ లో అందించిన చరిత్ర కలిగిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తామని పార్లమెంటు సాక్షిగా చెప్పడం దుర్మార్గమన్నారు. లాభాల బాటలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు కరణ చేస్తామని చెప్పిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ,వచ్చే నెలలో చత్తీస్గఢ్ ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం అక్కడ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా చూస్తామని చెప్పడం చూస్తా ఉంటే కేంద్ర ప్రభుత్వానికి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వపై ఒత్తిడి తేవకపోవడం వలన, తన కేసుల నుండి బయటపడడానికి ప్రభుత్వానికి దాసోహం అవడంతో ఇష్టానుసారంగా ఇక్కడ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేస్తూ ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి అవకాశాలను దూరం చేస్తుందన్నారు. కావున కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఉక్కు పరిశ్రమ సాధించుకోవడం కోసం, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం బందుకు అన్ని వర్గాల ప్రజలు విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులు యువకులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి జై. మల్లికార్జున,వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకులు వీరేంద్ర, రవి,కిషోర్, ప్రవీణ్, సాయి, నాగేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మిగనూరు : అనేక పోరాటాలు 32 మంది విద్యార్థి యువకుల ప్రాణ త్యాగాలతో ఏర్పాటు అయినటువంటి విశాఖకు ఫ్యాక్టరీ మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని,యువజన హామీల్లో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 8న వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలకు బంద్ కు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యాసంస్థల బంద్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మోహన్ పిడిఎస్ఓ తాలూకా కార్యదర్శి సురేంద్ర బాబు వామపక్ష విద్యార్థి యువజన సంఘాలు రంగస్వామి, అజిత్,ఖాదర్, సమీర్,రమేష్,వెంకటేష్ పాల్గొన్నారు.

రైతుల నోట మట్టి కొట్టారు

విశాలాంధ్ర - చిప్పగిరి : హెచ్.ఎల్.సి కెనాల్ ద్వారా ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు తాగు సాగు నీరు అందించాల్సి ఉండగా గత కొన్ని సంవత్సరాలుగా హై లెవెల్ కెనాల్ నుండి ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు రావలసిన వాటా ఎక్కడకు వెళుతుందో హంద్రీనీవా నుండి ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు అనాధికారికముగా తూము ఏర్పాటు చేసుకొని సాగు, తాగునీరు ఇరిగేషన్ అధికారులు సరఫరా చేస్తున్నప్పటికీ ఆలూరు బ్రాంచ్ కెనాల్ ఆయకట్ట రైతులు ఖరీఫ్ సీజన్ కింద మిరప మొక్కజొన్న వివిధ పంటలు సాగు చేయడం జరిగింది. ఖరీఫ్ సీజన్ లో సరైన సమయంలో వర్షాలు కురవకపోవడం వల్ల ఆలూరు బ్రాంచ్ కెనాల్ పై ఆధారపడి పంటలు సాగు చేస్తే తీరా పంటలు చేతికందే సమయములో కెనాల్ కు నీటిని నిలిపివేయడంతో రైతుల నోట మట్టి కొట్టారని చిప్పగిరి గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి శుక్రవారం హంద్రీనీవా కాలువ నుండి ఆలూరు బ్రాంచ్ కెనాల్ కు సరఫరా చేస్తున్న తూము దగ్గరకు వెళ్లి చూడగా అక్కడ ఎలాంటి తూము కనపడకుండా ఇరిగేషన్ అధికారులు రాత్రికి రాత్రి పూర్తిగా సాగునీరు సరఫరా అవుతున్న తూమును మట్టితో కప్పి వేయడంతోఆయకట్ట రైతులు ఇరిగేషన్ అధికారులపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సాగునీటిని నిలిపివేయడం ఎంతవరకు సమంజసం అని ఎకరముకు లక్షలు చొప్పున పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తే రైతులను ఏమాత్రం పట్టించుకోకుండా ఇరిగేషన్ అధికారులు ఏకపక్షంగా నీటిని నిలిపివేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ఆయకట్ట రైతులను దృష్టిలో ఉంచుకొని సాగునీటిని తక్షణమే సరఫరా చేసి రైతు కుటుంబాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సర్వర్ ఖాన్, శ్రీరాములు, వైకుంఠం వెంకటేశ్వర్లు, కొనకొండ్ల సుంకన్న,దేగల హోలుఈరప్ప, కొండా రామాంజనేయులు, గోపాల్ , గోపి , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలి

- మండలం లో మోడల్ స్కూల్ ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలి
- వసతి గృహాన్ని ప్రారంభించే వరకు ఉద్యమాలు కొనసాగిస్తాం
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్

విశాలాంధ్ర - దేవనకొండ : మండల కేంద్రంలో ప్రభుత్వ వసతి గృహాన్ని తక్షణమే పునఃప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో "జగనన్నకు చెబుదాం (స్పందన)" కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య కు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేవనకొండ మండలంలో కరువు విలయతాండవం చేస్తుందని అన్నారు. కరువు, కటకాలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధి కోసం ఇతరుల ప్రాంతాలకు వలసలు వెళ్తే,వారి పిల్లలను చదువుకునేందుకు ఇతర ప్రాంతాల్లోని వసతి గృహాల్లో చేర్పించి,అందుబాటులో ఉన్న పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందని అన్నారు. దీంతో మండలం లో విద్యా ప్రమాణాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. మండలంలో పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా ఏఐఎస్ఎఫ్‌గా ఆందోళనలు,ఉన్నతాధికారులకు,ప్రజా ప్రతినిధులకు విన్నపించిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. వసతి గృహం లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి,దేవనకొండలో బాలుర, బాలికల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని అన్నారు.వాటితో పాటు మండలంలో మోడల్ స్కూల్ ను కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ వినతిపత్రాన్ని సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు,భాస్కర్,నాయకులు సింహాద్రి, సురేంద్ర, పాల్గొన్నారు.

హంద్రీ-నీవాకు పంట కాలువలను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - దేవనకొండ : కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన మండలం గా ఉన్న దేవనకొండ మండల సమగ్ర అభివృద్ధి పట్ల తక్షణ చర్యలు చేపట్టాలని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం.నరసారావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన దేవనకొండ లో చేపట్టిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం లో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య గారికి మండల సిపిఐ ప్రతినిధి బృందం వినతి పత్రం అందించి మండలంలోని పలు సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో ప్రధాన సమస్యలు విద్యా,వైద్యం,ఉపాధి తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పాలకులు మారిన ప్రజల తలరాతలు నేటికీ మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెంతనే హంద్రీ-నీవా నీరు ఉన్న చివరి ఆయకట్టు దాకా రైతాంగానికి సాగు కోసం నీరు అందించడానికి పిల్ల కాలువ నిర్మాణం నేటికి చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత కరువు నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కరువు మండలంగా ప్రకటించినప్పటికీ రైతాంగాన్ని ఆదుకునేందుకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పనులు లేక వలసలు వెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. వలసల నివారణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తూ తగు చర్యలు చేపట్టాలన్నారు. కావున మండల ప్రజల సమస్యల పరిష్కారం పట్ల తక్షణ చర్యలు చేపట్టగలరని వారు జిల్లా జాయింట్ కలెక్టర్ గారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా తమరు మా దృష్టికి తీసుకు వచ్చిన పలు సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సీనియర్ నాయకులు గుడిమరాళ్ళ తిమ్మప్ప, భక్తతుకారం, నరసింహులు, సుల్తాన్, మహేశ్వరప్ప,హనుమంతు, శ్రీనివాసులు, రామాంజనేయులు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి... ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం నిర్వహణ లో భాగంగా దేవనకొండ ఎంపీడీవో కార్యాలయము నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి... ఏఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా,ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా పరిష్కరిం చాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈరోజు వచ్చిన అర్జీలలో ఎక్కువ శాతం రెవెన్యూ, నీటి సమ స్యలు, పారిశుధ్యం పైన వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు సంబంధిత అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు... మండలాల్లో నిర్వహిస్తున్న "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమాలకు సంబంధిత మండలాలోని గ్రామాల విఆర్ఓ లు కూడా వచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఇంఛార్జి సిపిఓ ని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, దేవనకొండ తహసీల్దార్ వెంకటేష్ నాయక్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేవామూర్తులకు అవార్డులతో సత్కారం



విశాలాంధ్ర - వైద్యశాల : రెండు తెలుగు రాష్ట్రాలలోని సేవామూర్తులకు అవార్డులతో సత్కరిస్తామని రాజ్ కుమార్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత బి.రత్నకుమారి శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.అనేక రంగాలలో నిత్యం అనేకమంది నిస్వార్థమైన సేవలు అందిస్తున్నారని,అలాంటి వారిని గుర్తించి వారిని అవార్డులతో సత్కరించనున్నట్లు ఆమె వెల్లడించారు.మాజీ రాష్ట్రపతి ఏరో స్పేస్ సైంటిస్ట్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ 92 వ జయంతిని పురస్కరించుకొని నవంబర్ 20 న కర్నూల్ నగరంలోని ఎస్వీ కాంప్లెక్స్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.నాటక రంగం,రచయితలు, డైరెక్టర్స్, డాక్టర్స్,విద్య, వైద్య, న్యాయవాద,సాంస్కృతిక,సంగీత, నృత్య, ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా, ప్రభుత్వ , ప్రైవేట్ రంగ సంస్థల వారిని ఆహ్వానిస్తున్నామని బి.రత్నకుమారి తెలిపారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు మీ ఫోటోతో పాటు పూర్తి వివరాలతో నవంబర్10వ తేదీ లోపు 7569425354 ఈ నెంబర్ కు వాట్సప్ చేసి దరఖాస్తు చేసుకోవాలని రాజకుమార్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు బి. రత్నకుమారి తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఏళ్ల తరబడి మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలు ఎదుర్కొంటున్నారని,ప్రభుత్వం చొరవ చూపి తక్షణమే పరిష్కరించాలని ఎస్టియు రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ నాయుడు,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వీరచంద్ర యాదవ్,రాష్ట్ర నాయకులు లోక్య నాయక్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఎస్టియు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు రవి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు గత రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతున్నాయని, మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయులు నూతన సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు పాఠశాల అసిస్టెంట్స్, ప్రధానోపాధ్యాయులుగా, అర్బన్ విద్యాధికారి, డిప్యూటీ డీఈవో పదోన్నతులు కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు తక్షణమే బదిలీలు చేపట్టాలని కార్పొరేషన్ ఉపాధ్యాయులకు జిపిఎస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఎస్ టి యు నాయకులు ప్రహల్లాద,ఉరుకుందప్ప,రాజా సతీష్,ఖలీల్,జుబేర్, జంబులయ్య ,గురురాజా, భీమరాజు ,గంగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలు దొంగతనం

విశాలాంధ్ర -గోనెగండ్ల : మండల కేంద్రమైన షాది ఖాన పక్కన అచ్చుకట్ల వీధిలో దేశాయ్ రామ్ తుల్లా షాహిదాబీ ఇంట్లో సుమారు సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల మధ్యలో ఇంట్లో ఎవరు లేని టైం చూసి నలుగురు దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువా మొత్తంని విరగగొట్టి అందులో 3 లక్షల రూపాయలు బంగారు మూడు తులాలు వెండి 20 తులాలు దొంగలు ఎత్తుకెళ్లడం జరిగింది. ఇంట్లో అలజడి శబ్దం విన్న మహబూబ్ ,అప్సర్ ,చుట్టుపక్కల వారు దొంగల్లో ఒకరిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కి అప్పజెప్పడం జరిగింది.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చెట్టుకు బైకు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : 44వ జాతీయ రహదారిలో వెళ్తూ ప్రమాదవశాత్తు చెట్టుకు బైకు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంకాలం 5 గంటలకు చోటుచేసుకుంది. వివరాల మేరకు వెల్దుర్తి మండలం సూదిపల్లి గ్రామానికి చెందిన శేఖర్, రాజు లు డోన్ నుంచి యూనిక్ క్రాన్ మోటార్ సైకిల్ లో గ్రామానికి వెళ్తూ హైవేలో విజయ దాబా దగ్గర ప్రమాదం చోటు చేసుకుందని వారు తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు ఇద్దరు మద్యం సేవించినట్లు తెలిపారు. హైవే పెట్రోలింగ్ పోలీసులు హైవే అంబులెన్స్‌లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వారి పేర్కొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 04, నవంబర్ 2023

బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గౌరు చరిత ఆధ్వర్యంలో బాబుషురిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా శుక్రవారం కల్లూరు మండలం పుసులూరులో ఇంటింటికి వెళ్లి మినీమేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియజేస్తున్నా పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టీడీపీ ఇన్చార్జ్ గౌరు చరిత మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో వైసీపీ చేస్తున్న అరాచకాలు ప్రజలు తీసుకెళ్తామన్నారు.మండల అధ్యక్షుడు డి.రామాంజనేయులు, మాజీ ఎంపీపీ మాధవి, మాదేష్, పుసులురు నాయకులు ఆర్బీకృష్ణ,సర్పంచ్ రాముడు, సుందరం,తిమ్మరెడ్డి, లింగారెడ్డి, ఐటీడీపీ వెంకటేష్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,బీసీ సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేశ్ గౌడ్, అర్బన్ ముఖ్య నాయకులు పెద్దపాడు తిరుమలేష్ రెడ్డి, పెద్ద బీచూపల్లి,చిన్న బీచూపల్లి, పెద్దటేకురు సాయి తరుణ్ రెడ్డి,బొల్లారం వీవీ రమణ రెడ్డి, విజయ్,మస్తాన్, లక్ష్మన్న, రేమదురు రామ నాయుడు, శేశి రెడ్డి,బజరన్న, జనసేనపార్టీ శివ కృష్ణ, నాయకల్లు విజయ్, మరియు తదితరులు పాల్గొన్నారు

సాఫీగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా: మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ భవనంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. ఎంపీపీ సువర్ణమ్మ అధ్యక్షతన ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు వారి వారి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని..నష్టపోయిన రైతుల పంటలకు నష్ట పరిహారం చెల్లింపు వంటి అంశాలు సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. మండలానికి ఉపాధి నిధుల నుండి రూ.65 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఆనిధులను ఆయా గ్రామాలకు కేటాయించినట్లు ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దారు పుల్లయ్య యాదవ్, ఈవోఆర్డీ చక్రవర్తి, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు, ఏపీవో గౌరీబాయి, ఏపీఎం అంబమ్మ, ఏఈలు బషీర్, నాగేంద్ర, సర్పంచులు, జడ్పీటీసీ జగదీశ్వరెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు తీర్మానం చేశారని పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ గోడ పత్రికల విడుదల

విశాలాంధ్ర - కోడుమూరు : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఉపసంహ రించుకోవాలని,కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 8వ తేదీన జరిగే కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి కోరారు.శుక్రవారం పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణకు పూనుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 32 మంది ఆంధ్రుల ప్రాణ త్యాగాలతో నిర్మించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కారుచౌకగా కార్పొరేట్లకు అమ్మేస్తూ, ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. లాభాల్లో నడుస్తున్న పరిశ్రమను నష్టాల్లో చూపిస్తూ, ప్రైవేట్ పరం చేయడం సమంజసం కాదన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువత కు ఉపాధి కల్పించడంలో ఘోరంగా విఫలం చెందారని అన్నారు. ఈ రాష్ట్రంలో నిరుద్యోగుల, ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించి, మీ వైఖరి ని తెలియజేయాలని అన్నారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరంల పాటు శంకుస్థాపనలు చేస్తున్న కడప ఉక్కు పరిశ్రమ నిర్మించకపోవడం దారుణమన్నారు. ఇదిగో పరిశ్రమ అదిగో పరిశ్రమని అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు ఏ ఒక్కటీ కూడా అమలు చేయకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని మరింత చీకటిలోకి నెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విడుదల కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు వీరంజినేయులు,మునిస్వామి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులకు విజిలెన్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- ఆదోని రూరల్ : పట్టణంలోని అగ్రికల్చర్ ఫర్టిలైజర్స్, హెూటల్స్ ఆయా వ్యాపార సముదాయాలు కలిగిన యజమానులకు విజిలెన్స్ పై అవగాహన సదస్సును శుక్రవారం ద్వారక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అధికారులుగా విజిలెన్స్ ఎస్పి పూజిత,సిఐ సునీల్,ఫుడ్ ఇన్స్పెక్టర్ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ రఘురాం రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారం అన్నది లాభాపేక్షమే కాకుండా ప్రజల ఆరోగ్య దృష్ట్యా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. రైతుల పండించే పంటలు ఎక్కువగా సేంద్రియము వైపు మళ్లిస్తూ రసాయనిక ఎరువులను తగ్గించే రీతిలో ఫర్టి లైజర్ యజమానులు కృషి చేయాలన్నారు. హెూటల్స్ యాజమాన్యులు ప్రభుత్వ చట్టాలకు లోబడి మంచి పద్ధతిగా వ్యాపారాలు కొనసాగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఫర్టిలైజర్స్ అగ్రి జిల్లా అధ్యక్షులు అశోక్ నందరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు రాజుస్వామి, కార్యదర్శి వీరేష్, ప్రవీణ్, సోమశేఖర్‌ల పర్యవేక్షణలో సదస్సును ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.

సి.బెళగల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - సి బెళగల్ : సి బెళగల్ ఎస్సైగా మన్మధ విజయ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు సి.బెళగల్‌లో ఎస్సైగా బాధ్యతలు నిర్వహి స్తున్న ఏసీ పీరయ్య గూడూరుకు బదిలీపై వెళ్లడంతో కర్నూలు సిసిఎస్‌లో పని చేస్తున్న మన్మధవిజయ్ సి.బెలగల్ ఎస్ఐగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే గ్రామాలలో గుట్కా అమ్మకాలు మరియు అక్రమమద్యం అమ్మటం ప్రజలకు ఇబ్బంది కలిగే విషయాలు మరియుబహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం వంటి విషయాలపై కఠినంగా వ్యవహరిస్తామని అలాగే గ్రామాలలో ప్రజలు సామరస్యంగా అందరు కలిసిమెలిసి ప్రశాంత జీవనం సాగించాలని ఎస్సై మన్మద్ విజయ్ తెలిపారు.

గౌతమ్ మోడల్ పాఠశాలలో ...

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని గౌతమ్ మోడల్ పాఠశాలలో గ్రీన్ డే వెజిటబుల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ప్రిన్సిపాల్ ప్రశాంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలకు ఆకుపచ్చ రంగు గుర్తింపులో భాగంగా ఆకుపచ్చ రంగులోని వివిధ రకాల కూరగాయలను గుర్తించే విధంగా వారికి అవగాహన కల్పించారు. ప్రతిరోజు కూరగాయలు ఆహారంగా తీసుకోవడం వల్ల శరీరానికి మంచి పోషకాలు లభిస్తాయని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలో పలు చోట్ల అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలకు పాణ్యం ఎమ్మెల్యే, వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసానిరాంభూపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లూరు అర్బన్ 34వ వార్డులో రూ. 40 లక్షలతో పార్కు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమిపూజ, అదే వార్డులో రూ.1.15 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ బీవై.రామయ్య, వార్డు కార్పొరేటర్ వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

పాణ్యం నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లోని దాదాపు 9 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన రూ 15 లక్షల చెక్కులను సంబంధిత అర్హులకు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అందజేశారు.

ఓటర్ల నమోదుకు ప్రత్యేక క్యాంపులు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండలంలోని ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు వంటి సవరణలు చేయుటకు 4,5 తేదీలలో బీఎల్ఓలు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 9 లోపల ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. శని, ఆదివారాల్లో బీఎల్ఓలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఉండాలని సూచించారు. వివరాలకు తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించండి

విశాలాంధ్ర-ఆదోనిటౌన్: వ్యవసాయ రంగానికి సరఫరా చేసే రసాయనాల్లో, ప్రజలకు అందించే ఆహార పదార్థాల్లో నాణ్యతను పాటించాలని విజిలెన్స్ ఎస్పీ పూజిత సూచించారు. శుక్రవారం స్థానిక ద్వారక ఫంక్షన్ హాల్‌లో అగ్రికల్చర్, ఫర్టిలైజర్,హెూటల్ రంగానికి చెందిన వారికి అవగాహన సదస్సు జరిగింది. విజిలెన్స్ ఎస్పి పూజితతో పాటు, ఆదోని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, విజిలెన్స్ సిఐ సునీల్, ఫుడ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు వ్యాపారం అనేది లాభాపేక్షతో కాకుండా ప్రజలు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యతను మెరుగుపరిచి ప్రజలకు అందించాలన్నారు. ఫర్టిలైజర్ రంగానికి చెందిన వారు రైతులకు మంచి పంటలు పండించేందుకు నాణ్యమైన రసాయనాలను సరఫరా చేయాలని తెలిపారు.

పాలస్తీనాపై యుద్ధం ఆపాలి

విశాలాంధ్ర - కౌతాళం : పాలస్తీనా దేశంపై ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం ఆపాలని అవాస్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం జామియా మసీద్, మస్జిద్ ఏ మదీనా, నూరాలి మసీద్, మస్జిదే అక్సా, మసీదుల్లో ప్రార్థనలు ముగించుకొని ఖాదర్ లింగ స్వామి దర్గా బస్సు స్టాండ్ మీదుగా వైయస్సార్ ,అంబేద్కర్ సర్కిల్లో, ర్యాలీ అక్కడ చేరుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుభాన్ మాట్లాడుతూ ఈ యుద్ధంలో అమాయక ప్రజలు అభం శుభం తెలియని చిన్నారులు ప్రాణం కోల్పోతున్నారని, పాలస్థిన పేద దేశంపై ఇజ్రాయిల్ దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. భారతదేశ కూడా ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వడం సరికాదన్నారు. భారతదేశ ప్రజలు శాంతిని కోరేవారు ఐక్యమత్యంగా కలసి ముందుకెళ్లేవారన్నారు. ప్రపంచ దేశాల ముందు ఇజ్రాయిల్‌కు మద్దతు ఇచ్చి మన దేశ ప్రతిష్టలు దిగజార్చారన్నారు. పాలస్తీర్ణ దేశంపై తర్వాత నిందలు వేసి ఇజ్రాయిల్ బాంబుల వర్షం కురిపిస్తుందని పేర్కొన్నారు.పాలస్తీనకు మద్దతుగా ప్రపంచంలో అనేక దేశాలు ముందుకొచ్చాన్నారు.ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని యుద్ధం ఆపాలని కోరారు. జై భీమ్ నాయకులు సర్పంచ్ పాల్ దినకర్, మాజీ సర్పంచ్ అవతారం, ప్రజాసంఘాల నాయకులు మద్దతు పలికారు. ఖాజా హుస్సేన్, యాసర్‌పాష, మహబూబ్, మాసుంభాష, బాలకృష్ణ వీరాభిమాని రెహమాన్, మసీదుల ఇమాములు, కమిటీ నాయకులు ఉన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

నియోజవర్గంలో దూసుకుపోతున్న శివానందరెడ్డి
మిడుతూరులో బాబు స్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ
భారీగా హాజరైన తెలుగుదేశం కార్యకర్తలు
టీడీపీ కార్యకర్తల్లో జోష్ నింపిన మాండ్ర

విశాలాంధ్ర - మిడుతూరు : నాలుగున్నర సంవత్సరాలుగా నాసిరకమైన మద్యం అమ్మి లక్ష కోట్లు దోచుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు హయంలో మద్యం కుంభకోణం జరిగిందంటూ ఆయనపై కేసు పెట్టడం హేయమైన చర్య అని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి తెలిపారు. అంతేకాక ఉదయం పట్టణ ప్రాంతాల్లో సాయంత్రం గ్రామీణ ప్రాంతాల్లో మాండ్ర శివానందరెడ్డి సుడిగాలి పర్యటన చేస్తూ నందికొట్కూరు నియోజవర్గంలో తనదైన శైలిలో సరిలేరు నీకెవ్వరు అంటూ మాండ్ర దూసుకు పోతున్నారు. శుక్రవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన మిడ్తూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్, కాతా రమేష్‌రెడ్డి, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి పాల్గొని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో వచ్చేది మన ప్రభుత్వమే అంటూ జోష్ నింపుతున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి బాబుతో సాధ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధి శూన్యంగా మారిందని, ఎక్కడ చూసినా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన కట్టడాలు, నిర్మాణాలు, కంపెనీలు మాత్రమే ఉన్నాయని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం తెచ్చినటువంటి కంపెనీలు లేవని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కడని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రాభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగాన్ని పారద్రోలాలన్నా విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబుతోనే అది సాధ్యమన్నారు. రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఓటు అనే ఆయుధంతో రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిద్దామని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిత్త జయసూర్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుండం రమణా రెడ్డి, నందికొట్కూరు మాజీ ఎంపీపీ వీరం ప్రసాద్ రెడ్డి, తరిగోపుల గిరీశ్వర్‌రెడ్డి, మాజీ ఏపీపీ గంజాయి నాగముని, వగిడ్యాల తెదేపా కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి, వీపనగండ్ల మనోహర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డితోపాటు టీడీపీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ఎన్నికల ప్రశాంత నిర్వహణకు పటిష్ట ప్రణాళికలు

విశాలాంధ్ర - నంద్యాల: వచ్చే సార్వత్రిక ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ఠ ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్.పి లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా మనజీర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సరళి సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ఠ ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు సూచించారు. తప్పులు లేని ఓటర్ల జాబితా, మార్గదర్శకాల మేరకు పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, ఈవిఎం, ప్లానింగ్, పోలింగ్ సిబ్బంది, పోస్టల్ బ్యాలెట్ పేపర్, లా అండ్ ఆర్డర్, ఎలక్షన్ వ్యయం, పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్, కౌంటింగ్ తదితర అంశాలపై క్రమ పద్ధతిలో పకడ్బందీ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈవిఎం లు, వివి ప్యాట్ వాటి సంబంధిత పరికరాలను భద్ర పరుచుటకు స్ట్రాంగ్ రూమ్ లు పూర్తి స్థాయిలో భద్రత ప్రమాణాలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధారణ ఎన్నికలలో ప్రధానంగా శాంతిభద్రతలు సరిహద్దు చెక్ పోస్టుల ఏర్పాటు, కమ్యూనికేషన్ వ్యవస్థ పటిష్టంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

జాతీయస్థాయి పోటీలకు శ్లోక విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- నందికొట్కూరు: గత నెల 25 నుండి 29 తేదీ వరకు నెల్లూరులో నిర్వహించిన సి.బి.ఎస్.సి సౌత్ జోన్ క్రీడా పోటీల్లో నందికొట్కూరు లోని శ్లోక సీ.బీ.ఎస్.ఈ పాఠశాల విద్యార్థులు అజయ్‌రెడ్డి 800 మీటర్స్ రన్నింగ్, ముదాస్సిర్ -షాట్ పుట్ మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచి చత్తీస్‌ఘడ్‌లో ఈ నెల 5,6,7 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి , కరస్పాండెంట్ శ్రీనివాస రెడ్డి , డైరెక్టర్స్ కవిత మరియు శ్రీదేవి రెడ్డి హర్షం వ్యక్తం చేస్తున్నట్లు శుక్రవారం వారు విలేకరులకు తెలిపారు. అలాగే వారికి ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు రవూఫ్, జానీ లను అభినందించడం జరిగినది.

నారాయణ విద్యార్థుల ప్రతభ

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: నాసా అధ్వర్యంలో నిర్వహించిన రోడ్ మ్యాప్ టూ స్పేస్ స్టూడెంట్ ఆర్ట్ కాంటెస్ట్ ప్రోగ్రామ్ లో స్థానిక మాధవ నగర్ లోని నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారనీ ప్రిన్సిపాల్ మహ్మద్ అల్తఫ్ తెలిపారు. ప్రతి ఏడాది జరిగే ప్రోగ్రామ్ కు ఎంపికైన విద్యార్థులకు స్కూల్ ఏజిఎం రమేష్ కుమార్ ఆదేశాల శుక్రవారం అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భూమిపై పర్యావరణ కాలుష్యము ఏర్పడినప్పుడు మానవులు స్పేస్ పైన నివసించడానికి అక్కడి వాతావరణం అనుకూలతను పరిశోధించడం అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు నాసా కొన్ని థీమ్స్ ఎంపిక చేసిందని, అందులో స్పేస్ కాలనీ, స్పోకే హెూటల్ , అస్టెరియట్ మైనింగ్ అంశాలను తయారు చేసిన ప్రాజెక్ట్ ను నాసాకు అందజేస్తామన్నారు. రూపంలో తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మి, ఏడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నాగేంద్ర పాల్గొన్నారు.

మత్స్య రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చొరవతోనే రాష్ట్రంలో మత్స్య రంగం అభివృద్ధి చెందుతోందని ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చెప్పారు. శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో కర్నూలులోని రేవూరి గార్డెన్ లో మూడు రోజుల పాటు జరిగే రొయ్యలు,ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ను ఆయన నగర మేయర్ బివై రామయ్య,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర అక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ కో-వైస్ చైర్మన్ వడ్డే రఘురామ్,రాష్ట్ర ఫిషర్మెన్ కో ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ కొండూరు అనిల్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్య రంగం అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు.ముఖ్యమంత్రి ఫిష్ఆంధ్ర పేరుతో అవుట్లెట్లను ఏర్పాటు చేసి మత్స్య సంపద విక్రయాలను ప్రజలకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోనే రొయ్యల ఉత్పత్తిలో రాష్ట్రం అ గ్ర స్థానంలో ఉందని చెప్పారు.ప్రతి ఒక్కరూ మెరుగైన ఆరోగ్యం కోసం మంచి పోషక విలువలు కలిగిన సీ ఫుడ్ ను విరివిగా తీసుకుని, ఆక్వా రంగాన్ని ప్రోత్సహించాలన్నారు.ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో భాగంగా చేపలు, రొయ్యలతో తయారు చేసిన ఫ్రై, కర్రీ, బిర్యానీ వంటి అన్ని రకాల వంటకాలు అందుబాటులో ఉంచారు. కార్యక్రమంలో మత్స్య శాఖ జిల్లా సంచాలకులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్ష,కార్యదర్శులుగా..

విశాలాంధ్ర - నంద్యాల: ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం సర్వసభ్య సమావేశంలో రానున్న రెండు సంవత్సరాలకు ఈ విభాగం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలుగా డా.అరుణ కుమారి, గౌరవాధ్య క్షురాలుగా డా. నాగమణి, కార్యదర్శులుగా డా.శైలజ, డా.సుసుమ,కోశాధికారిగా డా.రాధిక, ఉపాధ్యక్షులుగా డా.నాగరేఖ, డా.చంద్రకళ, సంయుక్త కార్యదర్శులుగా డా.అరిఫాబాను, డా.అనిత, కార్యవర్గ సభ్యులతో పాటు పలువురు ఎంపికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం ద్వారా కౌమార బాలికల ఆరోగ్య పరిరక్షణ ప్రత్యేక కార్యక్రమాలు, పాఠశాల, కళాశాలల్లో బాలికలకు అవగాహన సదస్సులు నిర్వహించబోతున్నామని తెలిపారు. నూతన కార్యవర్గాన్ని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అభినందించారు.

ఘనంగా ముఖద్వారపు విగ్రహాల ప్రతిష్ఠ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని డి.వనిపెంట మజరా డి.కొత్తపల్లెలో వెలసిన రామాలయానికి ఎరువ పెద్దీశ్వరరెడ్డి, రోసిరెడ్డి, పెద్ద నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డిల సహకారం రూ.3 లక్షలతో అనంతపద్మనాభస్వామి, విఘ్నేశ్వరుడు, లక్ష్మీదేవి విగ్రహాలతో ముఖద్వారాన్ని ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా శుక్రవారం దేవస్థానం అర్చకులు జనార్ధనశర్మ, సంపత్‌శర్మల ఆధ్వర్యంలో రామాలయంలో గణపతిపూజ, అభిషేకం, పుణ్యాహవచనం, నవ గ్రహపూజ, కళశస్థాపన పూజలు నిర్వహించారు. అనంత పద్మనాభ స్వామికి పంచామృత అభిషేకం, గణపతి, సుదర్శన, నవగ్రహ హెూమం, పూర్ణాహుతి, విగ్రహ ప్రతిష్టాపన తదితర హెూమాలు నిర్వహించారు. ముఖద్వారాన్ని క్రేన్ సాయంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన మహిళా బృందంచే కోలాటం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో మండలాభివృద్ధి చేశాం

విశాలాంధ్ర - హెూళగుంద : దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు వైసీపీ ఇంచార్జ్ నారాయణస్వామి సహకారంతో మండలాభివృద్ధి చేశామని వైసీపీ నాయకుడు ఈసా అన్నారు .హెూళగుందలోని ఈ బీసీ కాలనీలో శుక్రవారం సచివాలయం 2 కు మంజూరైన గడప గడప 20 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఈసా మాట్లాడుతూ మంత్రి జయరాం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడడమే కాక మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేశారని కొనియాడారు. సీసీ రోడ్డు వేయడం పట్ల ప్రజల కష్టాలు తీరాయన్నారు. గడప గడప కార్యక్రమంలో మంత్రి వీధుల్లో తిరిగి సీసీ రోడ్డు వేయిస్తానని హామీ ఇచ్చి నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గడప ,గడప నిధులతో సినిమా కాలనీ వద్ద బీసీ కాలనీలో సిసి రోడ్లు వేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ షఫీ ఉల్లా వైకాపా నాయకులు హనుమప్ప మల్లయ్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర- సి.బెళగల్: నేటి నుండి రెండు రోజులపాటు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మండల తహసిల్దార్ శేషఫణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సి.బెళగల్ లోని మండల అభివృద్ధి కార్యాలయంలో ఆయన సమావేశాన్ని నిర్వహించి ఆ సమావేశంలో మాట్లాడుతూ నాలుగవ తేదీ అనగా శుక్రవారం 5వ తేదీ శనివారం వరకు ఉదయం పది గంటల నుండి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ తెలిపారు 143 కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గం లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బూతు స్థాయి అధికారులు హాజరవు తారని కావున ప్రజలు తమకు ఓటు హక్కు ను కలిగి ఉన్నారో లేదో తెలుసుకొనుటకు మరియు కొత్తగా ఓటు హక్కు పొందుటకు జనవరి 2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు నమోదు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని మరియు తొలగింపునకు ఫారం 7, స్థానిక మార్పు (చిరునామా) మరియు ఏమైనా వివరాలు మార్పు లు మరి చేర్పులు చేసుకొనుటకు ఫారం 8%రా% దరఖాస్తులు చేసుకోవచ్చని అలాగే పోలింగ్ కేంద్రంలో జాబితా కూడా బూతు లెవల్ అధికారుల వద్ద పోలింగ్ కేంద్రాలలో ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల వారు తమ బూతు స్థాయి ఏజెంట్లను పోలింగ్ కేంద్రం వారిగా నియమించిన ఎడల వారికి సంబంధించిన జాబితా కార్యాలయమున సమర్పించి పోలింగ్ కేంద్రంలో వద్ద హాజరై ఓటర్లకు ఓటు హక్కు కల్పించుట యందు అవగాహన కల్పించగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చేసేఫణి తో పాటు ఎంపీడీవో మరియు ఈ ఓ ఆర్ డి సందీప్ మరి అన్ని గ్రామాల విఆర్వోలు తదితర అధికారులు పాల్గొన్నారు.